31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 20 మార్చి 2026 పేజీలు : 8

# మండలి 'విప్'గా బల్మూరి

**-అభినందించిన కాంగ్రెస్ నేత గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 19 :** శాసనమండలి విప్ గా బల్మూరి వెంకట్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉగాది రోజైన గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బల్మూరి వెంకట్ ఎన్ ఎస్ యు ఐ నేతగా తన కెరీర్ ప్రారంభించారు. 2021 హుజురాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేసి ఓటమి చెందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయనకు 2024లో ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం లభించింది. తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో పాటు బల్మూరి వెంకట్ ను విప్ గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మండలి విప్ గా నియమితులైన బల్మూరి వెంకట్ ను స్థానిక కాంగ్రెస్ నేత గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి అభినందించారు.

### దుబ్బ రాజన్న గుడి

## రంగుల వివాదానికి ముగింపు





చురకలు
దుబ్బ రాజన్న గుడిపై రాజకీయ క్రీనీడ

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయంలో నెలకొన్న రంగుల వివాదానికి చివరకు పరిష్కారం లభించింది. "దుబ్బ రాజన్న గుడి పై రాజకీయ క్రీనీడ" అనే కథనం చురకలు దినపత్రికలో ఈ నెల 19 వెలువడిన తర్వాత భక్తుల ఆగ్రహం, ప్రజా స్పందన నేపథ్యంలో అధికారులు తక్షణ చర్యలకు దిగారు.
దేవాలయంపైభాగంలో కాంగ్రెస్ త్రివర్ణ పతాకాన్ని తలపించే విధంగా అద్దిన రంగుల్లో భాగంగా ఉన్న ఆకుపచ్చ రంగును పూర్తిగా తొలగించారు. దీంతో ప్రస్తుతం గుడి పైభాగంలో రాజకీయ సంకేతాలకు అవకాశం లేకుండా సరళమైన కాషాయ వర్ణం మాత్రమే ఉంచబడింది. రంగుల వల్ల ఏర్పడిన వివాదానికి ఇదే మూల కారణం కావడంతో.. ఈ మార్పుతో సమస్య పూర్తిగా పరిష్కారమైందని -2లో

### కాంగ్రెస్ ప్రభుత్వంలో

# అన్ని వర్గాలకు ప్రాధాన్యత

- మైనార్టీలకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్





**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 19:** కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ గా అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పి స్తుందని, దేశంలో అన్ని మతాలను కులా లను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రంజాన్ పం డుగ సందర్భంగా ముస్లీం సోదర, సోదరి మణులకు గురువారం ధర్మపురి పట్టణం లోని ఎస్ఎచ్ గార్డెన్ లో తోఫా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లీం పేదలకు తోఫా పంపిణీ చేయాలని నిర్ణయించారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని 2058 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా పేద ముస్లింల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే ధర్మపురి నియోజకవర్గంలో అత్యధిక తోఫాలు పంపిణీ చేశామని తెలిపారు.వచ్చే -2లో

### పేద మైనారిటీల

# కష్టసుఖాల్లో అండగా ఉంటాం

**ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫాల పంపిణీలో రాష్ట్ర మంత్రి అడ్లూరి**







**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 19 :** పేద ముస్లీం మైనార్టీల కష్ట సుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉం టుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నా రు. గురువారం జగిత్యాల జిల్లా ఎండ పల్లి మండలం రాజారాంపల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం, ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ -2లో

# కేంద్రమంత్రి వర్సెస్ రాష్ట్రమంత్రి

**కరీంనగర్‌లో ఉగాది పండుగ రోజున బిజెపి, కాంగ్రెస్ కౌంటర్లు**





**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 19 :** ఉగాది పర్వదినం రోజున కూడా నాయకుల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుల వాకౌట్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. అయితే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా కేంద్ర మంత్రి కామెంట్స్ పై కౌంటర్ అటాక్ చేశారు. ఇద్దరూ కూడా పరాభవ నామ సంవత్సర వేడుకల్లో హాజరైన సందర్భంగానే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అసెం బ్లీలో వందేమాతరం పాడే సమయంలో -2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంలో...

**మొదటి పేజీ తరువాయి...** గోదావరి పుష్కరాలకు ధర్మపురికి పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి తో మాట్లాడి ధర్మపురి బస్ డిపో మంజూరు కోరకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలు వరకు ధర్మపురి బస్ డిపో నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమ ప్రభుత్వమని, ముస్లీం సోదర సోదరిమణులకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు, కౌన్సిలర్లు చిపిరిశెట్టి రాజేష్, విజయబాబు, వీర వేణి నాగలక్ష్మి, జింజర్ కానీ సువర్ణ కాంగ్రెస్ పార్టీతో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

### దుబ్బ రాజన్న గుడి

## రంగుల వివాదానికి ముగింపు

**మొదటి పేజీ తరువాయి....** భక్తులు అభిప్రాయపడుతున్నారు.మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రారంభమైన ఈ వివాదం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారి తీసి, ధార్మిక సంస్థలు, హిందూ సంఘాలు తీవ్రంగా స్పందించాయి. ఆలయ పవిత్రతను కాపాడాలని, రాజకీయ రంగులను తొలగించాలని భక్తులు పట్టుదలగా డిమాండ్ చేయడంతో అధికారులు స్పందించక తప్పలేదు.తాజా పరిణామంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ఇప్పుడైనా ఆలయాన్ని రాజకీయ ఛాయల నుంచి దూరంగా ఉంచినందుకు సంతోషంగా ఉంది” అని పలువురు పేర్కొన్నారు. ఆలయ సంప్రదాయానికి భంగం కలగకుండా తీసుకున్న ఈ చర్య సమస్యకు శాశ్వత పరిష్కారంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామం ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేసింది.. ప్రజల స్పందన, భక్తుల ఐక్యత ఉంటే సమస్యలకు పరిష్కారం సాధ్యమే. ఇకనైనా దేవస్థాన అధికారులు ఆలయాల పరిరక్షణలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### పేద మైనారిటీల

## కష్టసుఖాల్లో అండగా ఉంటాం

**మొదటి పేజీ తరువాయి...**విందులో పాల్గొని రంజాన్ తోఫాలను మంత్రి అడ్లూరి పంపిణి చేశారు.ధర్మపురి నియోజకవర్గంలోని ముస్లీం సోదరు లకు 2050 మందికి రంజాన్ తోఫా లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి పట్టణంలోని మజీద్ లు, ఈద్గా మరియు ఖాబ్రాస్థాన్ అభివృద్ధి కి రూ.51లక్షలు కేటాయించిన ట్లు,రాబోయే రోజుల్లోనియోజక వర్గంలోని ముస్లీంల మసీదుల అభివృద్ధి కోరకు అవసరమైన నిధులు అందించడానికి సిద్ధం గా ఉన్నానని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లీం సోదర సోదరీ మణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ఆర్జీ3 ఓసి1లో ఉగాది వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 19:** పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా సింగరేణి రామగుండం ఆర్జీ3 ఓసి1 సైట్ ఆఫీస్ మైసమ్మ ఆలయంలో ఉద్యోగులందరికి ఎలాంటి హాని జరగకుండా, మంచి ఉత్పత్తి సాధించి ఆయురారోగ్యాలతో ఉండాలని గనిలోని మైసమ్మను వేడుకుంటూ, ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి సిరా ప్రసాదం, పులిహోర, ఉగాది పచ్చడిని గనిలో యూనియన్ నాయకులు, ఆలయ కమిటీ, అధికారులు, ఉద్యోగుల సహకారంతో ఉద్యోగులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి డిటి రావు, గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి పాటింగ్, మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్ సంక్షేమ అధికారి సాయి స్వరూప్, నాయకులు ఎం.ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లేష్ యాదవ్, శేఖర్, నాగమల్లు, విజయ్, కుందార బాపన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేంద్రమంత్రి వర్సెస్ రాష్ట్రమంత్రి

**మొదటి పేజీ తరువాయి...**ఎంఐఎం సభ్యులు వాకౌట్ చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. సాక్షాత్తు శాసన సభలో చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఎంఐఎం ధిక్కరించిందని, గవర్నర్, స్పీకర్, ముఖ్యమంత్రి ఉన్న సభలో ఏ ఒక్కరూ ఆ పార్టీని వారించలేదన్నారు. వారిపై స్పీకర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో స్పీకర్ నిర్ణయంపై ప్రజలు నవ్వుకుంటున్నారని, ఒక పార్టీలో గెలిచి మరో పార్టీ బీఫామ్ పై పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారంటూ మండిపడ్డారు. ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం ఆలపించాల్సిందేనని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలో ఉండి ఉంటే ఎంఐఎం మెడలు వచ్చి వందేమాతర గీతం ఆలపించేలా చేసేవాళ్లమని స్పష్టం చేశారు. వంతేమాతర గీతాన్ని వ్యతిరేకిస్తే కటకటాల్లోకి నెట్టేవాళ్లమని, రాష్ట్ర పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంఐంఎం మోచేతి నీళ్లు తాగుతున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

గాంధీ వారసులం: మంత్రి పొన్నం ప్రభాకర్:

వందేమాతరం పాడే సమయంలో సభ్యులు బయటికి వెళ్ళిపోవడంపై స్పీకర్ కి ఫిర్యాదు చేయవచ్చని కేంద్ర మంత్రి బండి సంజయ్ కి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఉగాది రోజున ఎవరిని విమర్శించవద్దని అనుకున్నామన్నారు. గాందీ వారసులెవరో, గాడ్సే వారసులెవరో అందరికి తెలుసని, . గాడ్సే వారసులుగా విభజించి పాలించే మతతత్వ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రోజు విద్యా, వైద్యంలో ప్రపంచంతో పోటిపడే స్థాయిలో ఉందంటే గాందీజీ, పివి చూపిన బాటలేనన్న విషయం గుర్తు పెట్టుకోవాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష, మనోభావాలని రక్షించేది కాంగ్రెసే పార్టీ మాత్రమేనన్నారు. అబద్దాల పునాదుల మీద కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీజేపీ లొ సీనియర్లని బండిసంజయ్ తొక్కిన మాట నిజం కాదా అని అడిగారు.

# భక్తులతో కిక్కిరిసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం





**-స్వామివారిని దర్శించుకున్న ఎసిపి మడత రమేష్ దంపతులు.**

**-అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాటు.**

**-గోదావరిఖని టూ టౌన్ సిఐ ఎన్.ప్రసాద్ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 19:** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో పరాభవనామ సంవత్సరం ఉగాది పర్వదినాన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం భక్తులతో ఉదయం నుండి కిక్కిరిసి పోయింది.భక్తులు స్వామి వారి దర్శనం కోసం క్రమపద్ధతి పాటిస్తూ నరసింహుని నామ స్మరిస్తూ దర్శించుకో వడం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకు లు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వా దాలు అందజేశారు.పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వ దిన సంద ర్భంగా రామగుండం ఎసిపి మడత రమేష్ సతి సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఎసిపి దంపతులను ఆలయ నిర్వహణ అధికారి రాజ్ కుమార్,ఆలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్,గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనాన్ని కల్పించి,స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎసిపి మడత రమేష్ దంపతులు పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు,రైతులు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు.ఉగాది పర్వదినాన జరిగే జాతర సందర్భంగా గోదావరిఖని టూ టౌన్ సిఐ ఎన్.ప్రసాద్ రావు జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది. ఉగాది జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్వామి వారి దర్శనం,తాగు నీటి సమస్య లేకుండా భక్తులతో మమేకమై విధులు నిర్వహించారు.

# జిఎం కార్యాలయంలో ఉగాది వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 19 :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరంచుకుని రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జీ.ఎం. కార్యాలయ ఆవరణలో గురువారం ఉగాది వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సంవత్సర తీపి, చేదు జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న



సందర్భంగా ఉద్యోగులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖ సంతోషాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు.అంతే కాకుండా గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో అధిగమించి సంస్థ అభివృద్ధికి పాటుపడాల న్నారు.వేడుకల్లో భాగంగా ఉగాది పచ్చడిని జీ.ఎం. కార్యాలయ ఉద్యోగులందరికీ అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళీ కృష్ణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటూజీఎం బండి సత్య నారాయణ, విభాగతిపతులు బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, సునీల్ ప్రసాద్, శ్యామల, లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత నవరాత్రి వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

సనాతన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవ వేడుకలు స్మార్త,వైష్ణవ సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రారంభం అయినాయి. ఉగాదితో ప్రారంభించి శ్రీరామ నవమి వరకు క్షేత్రంలో వివిధ ఆలయాలలో నిర్వహించే నవరాత్రి వేడుకలలో పవిత్ర గోదావరి నదిలో మంగళ అభ్యంగన స్నానాలు ఆచరించిన భక్తులు దైవ దర్శనాలు చేసుకోవడం ఆనవాయితీ. వాసంత నవరాత్ర పూజలు చేస్తే అపమృత్యు భయమండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడులు ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నార సింహ పూజలకు ఉందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఉగ్ర, యోగ నార సింహ స్వాములుగల ధర్మపురి క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవా లను తొమ్మిది రోజులపాటు సాంప్ర దాయ పద్ధతిలో నిర్వహిస్తున్న క్రమంలో అనుదినం ఉదయం 5గంటలకు మంగళవాద్యా లతో, వేదమంత్రాలతో,ఆలయాల అర్చకులు గోదావరి నదికి వెళ్ళి, అర్చించి,పుణ్యాహ వాచనాది సాంప్రదాయ కార్యక్రమాలను జరిపి, స్థానిక దైవాల అభిషేకార్థం పవిత్ర జలాలను కొనితెచ్చి ఆలయాలను,



ఉత్సవ మూర్తులను సంప్రోక్షణ గావించడం సాంప్రదాయం. దేవస్థానం లోని ప్రధానాల యాలైన శ్రీయోగానంద , ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ స్వాములకు ఈసందర్భంగా దేవస్థానం ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో,వేద పండితులు,వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలోవిశేషారాధన, పంచోపనిషత్ యుక్త అభిషేకాదులను ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

**రామ నవరాత్రి ఉత్సవాలు**

సనాతన సాంప్రదాయాల సిరియైన గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం అయినాయి. పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది ఆదిగా శ్రీరామ నవమి వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న రామ నవరాత్రి ఉత్సవ వేడుక లను ప్రధానంగా పరమ పావనియైన గోదావరినదీ తీరాన వెలసిన రామాలయంలో రామ నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయ రీతిలో ఏటా ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఇందుకొ రకు విస్తృత ఏర్పాట్లను గావించారు. ధనుర్మా సోత్సవాలు,రామనవమి ఉత్స వాలను ఏటా ఘనంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం ఆలయ అన వాయితి. శ్రీరామ నవరాత్రి ఉత్సవాల పవిత్ర దినాల సందర్భంగా, తొమ్మిది రోజులు ఉదయాత్పూర్వం నుండే అభి షేక, నిత్యపూజ, ప్రత్యేక పూజలను వేదోక్త సాంప్రదాయ రీతిలో నిర్వహిం చేందుకు ఆలయ వంశపారంపర్య అర్చకులు తాడూరి బాలకృష్ణ శర్మ, బలరామశర్మ, బాల చంద్ర శర్మ, రఘునాథ్ శర్మ, ఆశృత్, వామనశర్మలు ఏర్పాట్లు గావించారు. ప్రత్యేక నవరాత్రి ఉత్సవ ప్రారంభ పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# ధర్మపురి పండితులకు అరుదైన గౌరవం

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

ఉగాది పర్వ దినం సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి చెందిన లబ్ద ప్రతిష్టులైన పండితులు సన్మానాలు సత్కారాలు పొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఏటా రాష్ట్ర ప్రభుత్వం పక్షాన దేవాదాయ,ధర్మా దాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉగాది పర్వదిన వేడుకల సందర్భంగా రాష్ట్ర రాజధానిలో క్రమంతప్పకుండా పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ధర్మపురి వాస్తవ్యులైన పండితునికి అరుదైన అవకాశం,గౌరవం లభిం చాయి. శృంగేరీ మహా సంస్థాన ఆస్థాన పౌరాణికులు, మల్లాది చంద్రశేఖర శాస్త్రి శిష్యులు, దేశ, విదేశాలలో ప్రవచనాలు చేస్తూ, లబ్ధప్రతిష్టులైన బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఈ సందర్భంగా



వరుసగా ఈ ఏడూ పంచాంగ పఠనం చేసి,సన్మానితులయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి,మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే ధర్మ పురి మరో పండితుడికి మరో అవకాశం దక్కింది. ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురికి చెందిన ప్రముఖ వేద పండితులు,ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంఆస్థానవేద పండితులు బ్రహ్మశ్రీ బొజ్జా రమేశ్‌శర్మ దేవాదాయ శాఖ పక్షాన సన్మానితులైనారు.

**గాయత్రి సత్రంలో పండిత సన్మానం**

శ్రీ గాయత్రి బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రంలో పండిత సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ప్రముఖ జ్యోతిష పండితులు కోరిడె చంద్ర శేఖర శర్మ పంచాంగ పఠనం సవివరంగా చేసి, రాశి ఫలాలను కవితా రూపంలో వినిపించి సన్మానితులైనారు. పండితులు పాలేపు చంద్రమౌళి శర్మ (వేదం), గుండి జగదీశ్వర్ (గాయకులు), మునిగ్యాల కిషన్ (నటన), లకు ఘనంగా సన్మానాలు గావించారు. అద్యక్షులు డాక్టర్ కొరిడె దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి అంబరీషా చార్య, ఇందారపు బండయ్య, కార్యవర్గ సభ్యులు,ముఖ్యులు పాల్గొన్నారు. ధర్మపురి క్షేత్రంలో దేవస్థానంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో భాగంగా,ఇందారపు లక్ష్మీ కాంతశర్మ (వేదం),పాలెపు చంద్ర శేఖర శర్మ (పురాణం),డాక్టర్ గుంపుల ప్రభాకర్ (సాహిత్యం), బుగ్గారపు కిశోర్ (నాటక రంగం),బొజ్జాసావిత్రి (గాయని) ,గుండి మహాదేవ్ (జ్యోతిషం),బుగ్గారపు రాజేంద్ర ప్రసాద్,(పంచాంగ కర్త) లను ఈఓ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

# శ్రీ అమరేశ్వరాలయంలో ఉగాది వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ అమరేశ్వరాలయంలో శ్రీ పరాభవనామ నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని ప్రత్యేక పూజలతోపాటు భక్తులకు అర్చకులు గంట్యాల విద్యాసాగర్ శర్మ షడ్రుచుల ఉగాదిపచ్చడి పంపిణిచేశారు. సాయంత్రం ఆలయంలో పరాభవ నూతన పంచాంగ శ్రవణం గావించారు. ఈకార్యక్రమంలో మార్కండేయ సంఘం అధ్యక్షుడు బండారి గంగాధర్, వార్డ్ సభ్యులు నక్క సురేష్, పెద్దూరి భరత్, సంతోశ్, మహేశ్, ద్యావనపెల్లి రాజయ్య, చిలుకలయ్య, తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 19 :** జగిత్యాల పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గురువారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రసాద్ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఉగాది పచ్చడి, బూరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరబూజ రవిందర్, ప్రధాన కార్యదర్శి కొలిచాల రవిందర్, ఆర్థిక కార్యదర్శి గుండేటి గంగాధర్, అర్బన్ అధ్యక్షులు మెట్ట మల్లికార్జున్, కార్యదర్శి కంటే అంజయ్య, అర్థిక కార్యదర్శి వేల్పుల ప్రతాప్, రాష్ట్ర శాఖ జాయింట్ కార్యదర్శి ఎల్ల గంగరాజం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 19 :** జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామ ఎరుకల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఎరుకల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగేపు మహేష్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, నాయకులు శ్రీరామ్ బిక్షపతి, అధ్యక్షులు దాసరి పోచయ్య, ఉపాధ్యక్షులు శ్రీరామ్ రాజన్న, ప్రధాన కార్యదర్శి గంగాధర్,సంఘు సభ్యులు దాసరి తిరుపతి, పోచయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చందయ్యాపల్లెలో ఘనంగా వెంకటేశ్వరస్వామి జాతర



**చురకలు విలేఖరి,జగిత్యాల, మార్చి,19 :** ప్రతి ఏడాది ఉగాది పండుగరోజున జరిగే శ్రీ వెంకటేశ్వరా స్వామి జాతర గురువారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ పూజారి శ్రీపేరుంబుధురి ఆంజనేయ స్వామి శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం బుగ్గారం, చిన్నాపూర్, వెల్గొండ, నేరెళ్ల, గోపులాపూర్, కల్లెడ, జగిత్యాల, ధర్మపురి, తక్కళ్లపెల్లి, సోమనపెల్లి తదితర. గ్రామాలనుండి తరలి వచ్చిన భక్తులు కొండపైకి వెళ్లి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు స్వామి వారి రథన్ని లాగి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదే మహేష్, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ మ్యాకల వెంకటేస్, జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ బోయినిపెల్లి ప్రశాంత్ రావు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

# అంబర చుంబితం..అంజన్న స్మరణం

రామ కిష్టయ్య సంగన భట్ల...



పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం గురు వారం భక్తి పారశ్యంతో పొంగి పోయింది. క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో చైత్ర శుద్ధ పాద్యమితో ప్రారంభించి తొమ్మిది రోజులపాటు వసంత నవరాత్రి ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో సుదూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ సాంప్రదా యాచరణలో భాగంగా విచ్చేసిన భక్త,యాత్రిక జనం భగవ న్నామ స్మరణలతో,జయజయ ధ్వనాలతో క్షేత్రం ప్రతిధ్వనించింది. ముఖ్యంగా పావు మండల దీక్షాపరులైన హన్మాన్ భక్తుల భక్తి పారవశ్యం అవధులు దాటి అలౌకిక ఆనందాన్ని ఆస్వాదింప జేసింది.ఉదయా త్పూర్వం నుండే దూర ప్రాంతాల నుండి ప్రయివేటు వాహనాలు,బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, ప్రధానా లయాల ముందు బారులుతీరి వేచి ఉండి దైవ దర్శనాలు చేసు కున్నారు. విశేషించి దేవస్థానంలోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహ మూర్తి,కళ్యాణ్ ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు మాలధారణం,మంత్రోపదేశాల ను పొందారు.ఇది వరకే దీక్ష బూనిన, గురువారం దీక్షలు స్వీకరించిన హన్మాన్ దీక్షాపరులైన భక్తులతో ఆంజనేయ ఆలయం కిటకిట లాడింది.ఇటీవలి కాలంలో ధర్మపురి దేవస్థానంలో సాంప్రదాయ రీతిలో హన్మాన్ దీక్షలను స్వీకరిస్తున్న క్రమంలో,పెద్ద సంఖ్యలో భక్తులు 11రోజుల ప్రత్యేక హన్మాన్ పావు మండల దీక్షలను స్వీకరించిన భక్తులు ఉదయాత్పూర్వంనుండి పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలను ఆచరించి,పునీతులై, శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థానాంతర్గత ప్రసన్నాంజనేయ ఆలయం ముందు దైవదర్శనార్థం బారులుతీరి వేచి ఉన్నారు.భక్తులకు దేవస్థాన ఈఓ పర్యవేక్షణలో,అర్చకులు నరసింహ మూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో అంజనీ తనయునికి ప్రత్యేక అభిషేకాలు ,నిత్యవిధి పూజలు,అర్చనలు గావించారు .వందలాది మంది హన్మాన్ దీక్షాపరులైన భక్తులు ప్రత్యేక దైవ పూజాదులలో భాగస్వాములైనారు.

**శ్రీరామాలయంలో నవరాత్రి పూజలు**

పరమ పవిత్ర గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో నదీ తీరాన వెలసిన అత్యంత ప్రాచీన శ్రీరామాలయంలో చైత్ర శుద్ధ ఉగాది మొదలు కుని, శ్రీరామనవమి వరకు తొమ్మిది రోజలపాటు నిర్వహించ నున్న రామ నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా తొలి రోజైన గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూర్వాభిముఖు లైయున్న సీతారామ ఏకశిలా విగ్రహం, ప్రభపై దశావతారాలు కలిగి,ఛత్రధారి గా భరతుడు,వింజామరవీస్తూ శత్రుఘ్నుడు ,అనంత పద్మనాభస్వామి, వేంకటేశ్వర శివ పంచాయ తనాలతో శోభిల్లుతున్న ప్రాచీన దేవాలయంలో సాంప్రదాయ వేదోక్త రీతిలో ఉదయాత్పూర్వం ఆలయ సంప్రోక్షణ గావించారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు తాడూరి బాలకిష్టయ్య శర్మ,బాల చంద్రశర్మ, బలరామశర్మ, రఘునాథ శర్మ,వామన శర్మ,ఆధ్వర్యంలో వేదవిదుల మంత్రోచ్చాటనల మధ్య అభిషేకాలు,పంచోపనిషత్ యుక్త షోడశోపచార పూజలు నిర్వహిం చారు. భక్తులకు దైవాశీస్సులం దించి, తీర్థ ప్రసాద వితరణ గావించారు.

# అంజన్న ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**-ఉగాది పచ్చడి పంపిణి,పంచాంగ శ్రవణం**

**-ఆలయానికి వంట పాత్రల వితరణ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో శ్రీ పరాభవ నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు .వెల్గటూర్ శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి, ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు ఉగాది షడ్ రుచుల పచ్చడి పంపిణిచేశారు.ఆలయ అర్చకులువకులాభరణం వెంకటేష్ శ్రీ పరాభవనామ నూతన సంవత్సర పంచాంగ శ్రవణం గావించారు. గ్రామం, ప్రజలకు ఎలాంటి ఫలితాలు ఉంటాయో వివరించారు.ఈ సందర్బం గా ఆజనేయ స్వామి ఆలయంలోప్రతి పౌర్ణమిరోజున నిర్వహించేఅన్నప్రసాద వితరణకు కావలసిన వంటపాత్రలను స్థానిక దాతలు మెరుగు శోభన్ బాబు, సింగం రమేష్,నెరేళ్ల సతీష్,గోలి సత్తయ్య, జైశెట్టి రామకృష్ణ, వేముల శేఖర్,మేడి చెలిమెల సత్యంలు రూ.40 వేల విలువగలవి అందజేసి భక్తి చాటుకున్నారు.వీరిని ఆలయ కమిటీ ఛైర్మన్ మేరుగు నరేష్ గౌడ్, పాలక వర్గసభ్యులుస్వామి వారిచిత్రపటాలను బహుకరించి శాలువాలతో సత్కరించారు.అనంతరం ధర్మపురి జూనియ ర్ సివిల్ కోర్టు బార్



అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన స్థానికుడైన న్యాయవాది బందెల రమేష్ ను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు పెద్దూరి భరత్ కుమార్,బండ మీది గోపి, గుమ్ముల సతీష్, జూపాక కిరణ్,బందెల రమేష్,గుమ్ముల వెంకటేష్,బందెల నర్సయ్య గౌడ్,సాగాని శ్రీనివాస్, మూగల సతీష్,అంబరీష్,రంగు అజయ్ కొప్పుల ప్రవీణ్,రాంలాల్, ఎర్రోళ్ల దీపక్, ఎనగందుల నరేశ్,సాయి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి



**చురకలు విలేకరి,జగిత్యాల, మార్చి 19 :** మున్నూరు కాపులు ఐకమత్యం తోనే అన్ని రంగాల్లో రానించాలని మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్,జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌లు పిలుపు నిచ్చారు.జగిత్యాల పట్టణంలోని మున్సి పల్ కాంప్లెక్స్ ఆవరణలో గురువారం మున్నూరు కాపువర్తక సంఘంఅధ్యక్షులు దీటి అంజయ్య పటేల్,కార్యదర్శి జంగిలి రవి ఆధ్వర్యం లో పరాభవ నామ ఉగాది సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉగాది పచ్చడి,బూరెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘము రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరిఅశోక్ కుమార్, తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్,గౌరవ సలహా దారు బండారి రాజ్ కుమార్,టి.జి.వో.జిల్లా అధ్యక్షులు కందుకూరి రవి బాబు,బి.జె.పి. నాయ కుడు పుప్పాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు అనిత గంగాదర్, కూతురు రాజేష్, పిట్ట ధర్మరాజు, చీటీ లక్ష్మి నారాయణ,కూతురు శేఖర్, జర్న లిస్ట్ వంగల రమేష్,అత్తినేని శ్రీనివాస్, అడప గంగారామ్,హరి కిరణ్,చిట్ల రవీందర్,పాము సత్యం,జంగిలి మల్లికార్జున్,అరిగెల అశోక్,మాసం రమేష్ బత్తుల శంకర్ ,కొలగాని మధు సూదన్,తుంగూరి సురేష్,ముస్కె శ్రీని వాస్,చుక్క సతీష్ పాల్గొన్నారు.

## సంఘ భవనానికి నిధులు కేటాయించాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 19 :** జగిత్యాల పట్టణంలోని ఆరె కటిక సంఘ భవనానికి నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం సంఘ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ సంఘ భవనానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఆరె కటిక సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రావుపేటలో ఘనంగా ఉగాది వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 19 :** జగిత్యాల అర్బన్ మండలంలోని గోపాల్ రావుపేట గ్రామంలో గల శివపంచాయతన సహిత ఆంజనేయస్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంబి వేణుగోపాలకౌశికచార్యులు, విశ్వనాథశర్మ, వాసుదేవాచార్యులు పంచాంగ శ్రవణం చేసి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తిప్పన్నపేట సర్పంచ్ దావ తిరుపతి,మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాంగాల పంపిణీ



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 19 :** ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం జగిత్యాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించి వేద పండితులకు పంచాంగల పంపిణీ నిర్వహించారు.అనంతరం పంచాంగ శ్రవణం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,నంబి మధుస్వామి, నంబి చిన్నుస్వామి,వాసుదేవ,కస్తూరి శ్రీనివాస్,రేపల్లె హరికృష్ణ పాల్గొన్నారు.

## పాత్రికేయుల నిరసన



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 19 :** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పోలీసులు ఓ పత్రిక విలేకరిపై దురుసుగా వ్యవహరించడంతో గురువారం మండల కేంద్రంలో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ...విలేకరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని దురుసుగా వ్యవహరించిన ఇద్దరు ఏఆర్ కానిస్టేబుల్ మరియు సివిల్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఫ్యారడైజ్-సెయింట్ జార్జ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 19 :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది...గంగా జమున తెహజీబ్‌కు ప్రతిరూపంగా మారుతాయని రేకుర్తి ప్యారడైజ్,కొత్తపల్లి సెయింట్ జార్జ్ స్కూల్స్ అధినేత ఫాతిమారెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లి సెయింట్ జార్జ్ స్కూల్ ఆవరణలో ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జుర వండ్లు,డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజాను విరమింపజేశారు.ఈసందర్భంగా ఫాతిమారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని



పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు.ఏడాదిలో 11 నెలలు తమ కోసం,ఒక నెల రమాజన్ మాసంమొత్తం అల్లాహ్‌కోసం కేటాయించి,చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు.ఈ సందర్భంగా హాఫీజ్ అహ్మద్ హిఫ్జిదువా చేశారు. ఇఫ్తార్ విందు ఇచ్చిన సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత ఫాతిమా రెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆఫీస్ ఫరీద్‌ఉద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





### సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ

# వర్ధంతి సందర్భంగా ఫాతేహ ఖానీ ప్రార్ధనలు

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 19 :** 29వ రంజాన్ మాసం పురస్కరించుకుని అఖిల భారత ఎంఐఎం మాజీ అధ్యక్షుడు, హైదరాబాద్ మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 18వ వర్ధంతి సందర్భంగా గురువారం కరీంనగర్ దారుస్సలాంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఫాతేహా ఖానీ, ప్రత్యేక దుఆ ప్రార్ధనల కార్యక్రమం జరిగింది. హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖతం ఖురాన్ చదవగా, మౌలాన ఖయ్యుం జియాయి దుఆ చేశారు. సుల్తాన్



సలావుద్దీన్ ఒవైసీ సేవలు చిరస్థాయిగా చిరస్మరణీయంగా నిలిచి పోతాయని, ఆయనను స్వర్గం ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకున్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీల కుటుంబీకుల ఆరోగ్యం కోసం, ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించి అభివృద్ధి చెందాలని, అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వం దేశ వ్యాప్తంగా వర్ధిల్లాలని, ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్ మొహసీన్ మొహియుద్దీన్, నాయకులు బాబుజానీ, అజర్ దబీర్, అరిఫ్ అహ్మద్, వాజిద్ అలీఖాన్, సాజిద్, షబ్బీర్, నిజాం, జబ్బార్, షాకిర్ నహ్దా, పార్టీ డివిజన్ స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో

# ఆదివరాహస్వామి క్షేత్రంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 19 :** మండల కేంద్రంలోని ఆది వరాహస్వామి క్షేత్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఆలయ కార్యనిర్వాహనాధికారి కాంతారెడ్డి, ఆ సంఘం అధ్యక్షులు గన్నవరపు రవి, ఉపాధ్యక్షులు బిల్లా



వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సభ్యులు చిర్రసత్యం,దేవునూరి చంద్రమౌళి,సుద్దాల కృష్ణమూర్తి, మానక ఓదెలు, తుండ్ల శ్రీనివాస్, కూనరాపు సతీష్,గుంపుల సతీష్, ఆవునూరి శంకర్, తాడికొండ రాజశేఖర్, నేలకశీటి కుమార్,బత్తుల శ్రీనివాస్, మల్యాల అశోక్, నాగరాజ్ తదితర శివసేన సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రంజాన్ కిట్లు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 19 :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం బీద కుటుంబాలకు రంజాన్ కిట్లను గురువారం మెహరాజ్ ఖాన్ అందజేశారు.కమాన్ పూర్ మండలనికి చెందిన కీర్తి శేషులు మహమ్మద్ ఖాన్ జ్ఞాపకార్థం (రిటైర్డ్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్) ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తనయుడు మెహరాజ్ అహ్మద్‌ఖాన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కమాన్ పూర్ మండలానికి చెందిన రొంపి కుంట,గుండారం, కమాన్ పూర్ ముస్లిం వంద 100నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా నిరుపేద ముస్లిం కుటుంబలు సభ్యులు మరియు షౌకత్‌ఖాన్ వరి తండ్రి పేరు మీద ప్రత్యేక ప్రార్థనలు మరియు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో షౌకత్ ఖాన్ మహమ్మద్ యూసుఫ్ లల్లూ సయ్యద్ నజీబ్ అఫ్రోజ్ అహ్మద్ హుస్సేన్ అబ్రోజ్ షోహెబ్ వాజీద్ అస్మాత్ ముజహీద్ సద్దాంబాబులు గౌస్‌అజ్జు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కమాన్‌పూర్‌కు పెద్దపీట

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 19 :** పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఉమ్మడి కమాన్ మండలంలో కాంగ్రెస్ కమిటీలో పెద్దపీట వేశారు. పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన వారిలో కమాన్ పూర్ మండలానికి చెందిన పలువురు వివిధ పదవులకు నియమితులయ్యారు.తోట చంద్రయ్య ప్రధాన కార్యదర్శి.(సెంటినరీ కాలనీ),సూర సమ్మయ్య ప్రధాన కార్యదర్శి. (జీడి నగర్‌గాండ్ల మోహన్ జిల్లా కార్యదర్శి.(కమాన్ పూర్),కటకం రవీందర్. జిల్లా కార్యదర్శి (రొంపి కుంట),కాటం సత్యం కార్యవర్గ సభ్యుడు.( సెంటినరీ కాలనీ),కుందారపు బాపు కార్యవర్గ సభ్యుడు.(రొంపి కుంట),శివ శంకర్ కార్యవర్గ సభ్యుడు.(జూలపల్లి) వీరి నియామకంపట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు.ఈ సందర్భంగా,రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు, ప్రధాన కార్యదర్శి శీనుబాబుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌కు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్‌కు,తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మార్చి 19 :** గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహిస్తామని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో జిపిఎల్ ఒకరోజు క్రికెట్ పోటీలను సర్పంచ్ ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో విజేతలకు 5016 స్థానిక సర్పంచ్ పోచాలు ఇవ్వనున్నారు. రెండో బహుమతి 3016 తంగెనపల్లి నరేష్ ఇవ్వనున్నారు. ఇందులో మొత్తం ఐదు గుండారం గ్రామానికి చెందిన జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో హనుమాన్ నగర్ మల్లేష్ 11 జట్లు పోటీపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన మల్లేష్ 11 జట్టు141 పరుగులు చేసింది అనంతరం హనుమాన్ నగర్ జట్టు 109 పరుగులకు ఆల్ అవుట్ అయింది. దీంతో ఫైనల్ విజేతలకు స్థానిక సర్పంచ్ జంగిలిపోచాలు ట్రోఫీతోపాటు 5016 అందజేశారు. రెండవ బహుమతి 3016రూపాయలు ఏం పేరు నరేష్ బహుమతులు అందజేశారు. ఆర్గనైజర్లు పిడుగు వేణు, గుర్రాల రాకేష్,జంగిలి అంజి,జంగిలి శేఖర్, జంగిలి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ నూతన కార్యవర్గం ప్రకటించిన టీపీసీసీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 19 :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇప్పటికే నియామకం కాగా పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా దీటి బాలరాజు, హనుమంత రెడ్డి, మారెల్లి రాజిరెడ్డి, ఎండీ మునీర్, అర్శనపల్లి వేంకటేశ్వర రావు,చొప్పరి సదానందం, ప్రధాన కార్యదర్శులుగా ఈసంపల్లి అంజుల్, ఫక్రూద్దీన్,పూదరి సత్తయ్య గౌడ్, పర్శవేని శ్రీనివాస్,అబ్దుల్ మోబిన్, దేవరకొండ రాజు,కొమ్ము శ్రీనివాస్, కసిరెడ్డి మహేందర్ రెడ్డి,గంగిరెడ్డి తిరుపతి రెడ్డి,నరసింగరావు,తోట చంద్రయ్య,సూర సమ్మయ్య, కోశాధికారి చిదురాల సదయ్య,అధికార ప్రతినిధులుగా పెంద్యాల మహేష్, భైరి రవి గౌడ్, సెగ్గెం రాజేష్, సన్నీ, కార్యదర్శులుగా గాదె సుధాకర్, వాసుదేవ రావు, అనుమ సత్యనారాయణ, కారెంగల రమేష్, తీర్థాల వీరయ్య, రావి సదానందం, ఎర్రం రాజిరెడ్డి, పూదరి రాజేందర్ గౌడ్, శంకర్, కొత్త నరసింహం, ఐలి శ్రీనివాస్, చంద్రమౌళి, బుద్దార్థి బుచ్చయ్య, గాండ్ల మోహన్, కటకం రవీందర్, ఇష్తకార్, జిల్లా కమిటీ సభ్యులుగా మేకల శ్రీనివాస్, సూత్రపు పరమేశ్, మిట్టపల్లి శ్రీకాంత్, సిరికొండ కొమురయ్య, కవ్వంపల్లి స్వామి, మాదాసు సతీష్, చెరుకు బుచ్చిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, ఎండీ హమీద్, బొడిగే భరత్ గౌడ్, కొత్తపల్లి రఘు, మంచినీళ్ళ భాస్కర్, మడుపు మధు, నరెడ్ల ఓదెలు, తాల్లపల్లి కుమార్, కాటం స్వామి, కుందారపు బాపు, సవ్వ శంకర్, నాగెల్లి జాని లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు

# సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 19 :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రావణ పఠాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు శచింతకుంట విజయరమణా రావు...తదుపరి ఎమ్మెల్యే విజయరమణారావు పోలీస్ అధికారులకు,కౌన్సిలర్లకి ,సర్పంచ్ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉగాది పచ్చడిని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు గారు మాట్లాడుతూ ...పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ పరాభవ నామసంవత్సర ఉగాది శుభా కాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరంలో పెద్దపల్లి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులు సైతం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్లు,ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్,సర్పంచులు,అర్చకులు కొండ పాక శ్రీనివాస చార్యులు,శివ మరియు కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురి అరెస్టు : సిఐ నిరంజన్ రెడ్డి



**చురకలు క్రైమ్,కరీంనగర్, మార్చి, 19 :** మార్చి 15 రాత్రి సమయంలో నగునూరు గ్రామంలో ఉన్న సిల్వర్ స్ప్రింగ్ విల్లాస్ లోని ఒక స్టోర్ రూమ్ లో ఉన్న కరెంటు కు సంబంధించిన సుమారు 60 వేల రూపాయల విలువగల కరెంటు వైర్ బండల్స్ ను దొంగిలించుకొని పోగా అట్టి యజమాని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దొంగిలించుకుని పారిపోయిన వ్యక్తుల గురించి వెతుకుచుండగ గురువారం రోజు ఉదయం సమయంలో తీగలగుట్టపల్లి నుండి ఆరేపల్లికి పోవు దారిలో ఎల్లమ్మ గుడి దగ్గరలో నలుగురు వ్యక్తులు కనబడగా వారు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచారించగా నగునూరులో జరిగిన దొంగతనం గురించి ఒప్పుకొని దొంగిలించుకుని పోయిన కరెంటు వైర్ సామానును పక్కనే గల చెట్లలో ఒక పొదలో మట్టి కప్పి దాచి ఉంచినమని వారు అచ్చటకు తీసుకపోయి దొంగిలించుకుని పోయిన కరెంటు సామాగ్రిని చూపించగా వెంటనే మేము ఇద్దరు పంచులను పిలిపించి వారి ముందు వంచనామా రాసి అట్టి కరెంటు వైర్ చుట్టాలను స్వాధీనపరచుకొని నేరం చేసిన నేరస్తులైన బొంత కుమార్, అలకుంట్ల జంపయ్య అలియాస్ జంపరాజు, సూర శివాజీ మరియు సూర నవీన్ లను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి వారిపై అరెస్టు మెమో జారీ చేయనైనది అరెస్టు అయిన వ్యక్తులు గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ జిల్లా నుండి బ్రతుకుతెరువు గురించి కరీంనగర్ లోని వావిలాలపల్లి మరియు తీగలగుట్టపల్లెలోని హనుమాన్ నగర్ లో ఇల్లులు కిరాయి తీసుకొని కుటుంబంతో సహా ఉంటున్నారు వారు కూలి పని చేసుకుంటూ త్రాగుడుకు బానిసలై సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఏదైనా దొంగతనాములు చేయాలని నిర్ణయించుకొని ఇట్టి దొంగతనానికి పాల్పడ్డామని మరియు ఇట్టి నేరస్తులు గతంలో కొన్నిసార్లు నగునూరులో ఉన్న విల్లాస్ లలో కూలి పని చేయుచుండగా కరెంటు సామాగ్రి చూసినామని రాత్రి సమయాల్లో ఎవరు ఉండరు అనే ఉద్దేశంతో మేము అక్కడకు వెళ్లి దొంగతనం చేసినామని ఒప్పుకున్నారు. అట్టి నలుగురు దొంగలను ఈరోజు రిమాండ్ గురించి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచడం జరుగుచున్నది. ఇట్టి దొంగలను పట్టుకున్నందుకు రూరల్ పోలీస్ స్టేషన్ యొక్క ఎస్ఐ లక్ష్మారెడ్డి మరియు కానిస్టేబుళ్లు అయినా సల్మాన్, అఫ్జల్ లను అభినందించనైనది.

## శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణం





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 19 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శ్రీ గోవర్ధనగిరి వేణు మనోహరాచార్యులు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భం గా ఆచార్యులు నూతన సంవత్సరానికి సంబంధించిన పంచాంగ విశేషాలను భక్తులకు వివరించి, గ్రహగతులు, రాశి ఫలితాలు, శుభ ముహూర్తాలు తదితర అంశాలపై స్పష్టమైన వివరణ అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉగాది తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పండుగ. ఈ రోజు నుంచి కొత్త ఆశలు, కొత్త సంకల్పాలతో జీవితాన్ని ప్రారంభించాలనే సందేశాన్ని ఇస్తుంది. ఉగాది పచ్చడి ద్వారా జీవితం లోని అన్ని రుచులను సమానంగా స్వీకరించాలనే భావనను తెలియజేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందడంతో పాటు నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించేలా మార్గదర్శనం అందింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వనమ రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి రవీందర్, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి తదితరులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## దమ్మనపేట యువకుడికి బిజిసెన్ అవార్డు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మార్చి 19 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన యువ ఫుడ్ బ్లాగర్ బంగుడపు చందు హైదరాబాద్లో నిర్వహించిన బిజినెస్ సోషల్ మీడియా అవార్డు 2026 కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. సికింద్రాబాద్లోని లయన్స్ భవన్లో లయన్స్ క్లబ్, బిజ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోషల్ మీడియాలో ఫుడ్ అండ్ లైఫ్ స్టైల్ కంటెంట్ సృష్టిస్తూ మంచి గుర్తింపు పొందినందుకు చందును సత్కరించారు. ప్రస్తుతం హైదరాబాద్లో ఫుడ్ బ్లాగింగ్ చేస్తూ వివిధ రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్ మరియు ప్రత్యేక వంటకాలను తన సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ 'చందు ముచ్చట్లు" ద్వారా ప్రజలకు పరిచయం చేస్తున్నారు. ఆయన సోషల్ మీడియా ఖాతాలకు వేల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన యువకుడు ఈ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల గ్రామస్థులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రామ గ్రామాన ఉగాది ఉత్సవాలు

- ఆలయాలలో పంచాంగం శ్రవణం
- వైభవంగా ఉగాది జాతర ఉత్సవాలు
- వర్షకొండలో స్వామివారి రథోత్సవం
- నరసింహస్వామి ఆలయాలలో అన్నప్రసాద వితరణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ ,తిమ్మపుర్,యామపుర్,ఫకిర్ కోండాపుర్,తిమ్మపుర్ తండ,వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి, కోమటీ కోండాపుర్,వర్షకొండ,డబ్బ, ఇబ్రహీంపట్నం, అమ్మకపెట్,కేశాపుర్, కోజన్ కోత్తంర్ గ్రామలలో గురువారం శ్రీ పరాభవనామ సవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సమిపం లోని గోదవరి నదిలో పుణ్య స్నానలను ఆచరించి గోదవరి జలాలను ఎదుర్కొంటు వచ్చి గ్రామలలోని అలయాలలోని దేవత ముర్తులపైన అభిషేకం చేసి భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. సాయంత్రం అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు.గ్రామలలో పలు కుల సంఘల అధ్వర్యంలో ఉగాది షడ్రుచుల పచ్చడి వితరణ జరిగింది.గ్రామలలోని నర్సింహ స్వామి అలాయలలో అన్నప్రసాద వితరణ జరిగింది. వర్షకోండ గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో ఉగాది జాతర ఉత్సవాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా



గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది జాతర ఉత్సవాల్లో భాగంగా ట్రాక్టర్లను మామిడి ఆకులతో అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు.అలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.











## సాంప్రదాయ రీతిలో పంచాంగ శ్రవణం



**రామ కిష్టయ్య సంగన భట్ల**

పరాభవ నామసంవత్సర ఉగాది సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో గురువారం సాంప్రదాయ ఆచరణ ప్రకారం పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో , శేషప్ప కళా వేదికపై దేవస్థాన అనువంశిక పంచాంగ కర్త బుగ్గారపు ప్రసాద్ శర్మ పంచాంగ పఠనం గావించి, వివిధ రాశుల సంవత్సర ఫలితాలను వివరించారు. అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింలు,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, దేవస్తానం తాజా మాజీ చైర్మన్ జక్కు రవీందర్, పిసిసి సభ్యులు దినేశ్,మాజీ ధర్మకర్తలు,భక్తులు పాల్గొన్నారు. గోదావరి తీరాన ఉన్న శ్రీరామాలయంలో,రామ నందేశ్వర,నర్మదేశ్వర పంచాయతనా లలో,గాయత్రి బ్రాహ్మణ నిత్యాన్న సత్రంలో,అన్నపూర్ణ సేవా సమితి, ఆధ్వర్యంలో పంచాంగ పఠన,శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు.



## వైష్ణవి హత్యకేసులో మరో ముగ్గురి అరెస్టు




**-వివరాలు వెల్లడించిన మెట్ పల్లి డిఎస్పీ రాములు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 19 :** కోరుట్ల మండలం మాధాపూర్ గ్రామానికి చెందిన గంధం వైష్ణవి (20) హత్య కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడు చిత్తారి హరిబాబు అరెస్టు కాగా, అతనికి సహకరించిన మరో ముగ్గురు కుటుంబ సభ్యులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం, చిత్తారి హరిబాబు అదనపు కట్నం కోసం తన భార్య వైష్ణవిని మానసికంగా మరియు శారీరకంగా వేధిస్తూ, అంతమొందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ వేధింపుల్లో హరిబాబుకు అతని కుటుంబ సభ్యులు కూడా సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. బాధితురాలిని వేధించడమే కాకుండా, హత్యకు ప్రేరేపించినట్లు నిర్ధారణ కావడంతో చిత్తారి లక్ష్మి (తల్లి), చిత్తారి ఆనంద్ (అన్న), చిత్తారి అశోక్ (అన్న) మెట్పల్లి డీఎస్పీ ఎ.రాములు ఆదేశాల మేరకు కోరుట్ల ఎస్సై చిరంజీవి కేసును లోతుగా దర్యాప్తు చేశారు. నిందితులను × గురువారం అదుపులోకి తీసుకుని మెట్ పల్లిలోని డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి రాములు ముందు హాజరుపరిచారు. అనంతరం వారిని న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు నిందితులను జైలుకు తరలించారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టం ముందు కఠినంగా శిక్షించబడతారని ఈ సందర్భంగా మెట్ పల్లి డిఎస్పి రాములు హెచ్చరించారు.